క్లుప్తంగా

గొల్ల, కురుమల సంక్షేమానికి కృషి



గొర్రెలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): గొల్ల, కురుమల సంక్షేమానికి కృషి చేస్తోందని తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలమెలలో పలువురికి గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి, నాయకులు సాయిచరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు, నాయకులు

హత్నూర: (సంగారెడ్డి): ప్రతిఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని ఎంపీఈఓ సువర్ణ అన్నారు. హత్నూర సర్పంచ్ వీరస్వామిగౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేష్, వార్డుసభ్యులు ఆసిఫ్, ఖదీర్, నర్సింహులు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కిష్టయ్య, నాయకులు పెంటేష్, కిష్టయ్య, ఆశయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

వెదురు సాగుకు ప్రోత్సహించండి

సంగారెడ్డి టౌన్: వెదురు సాగుతో పాటు ఉత్పత్తులకు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని మహేంద్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర అన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెదురు సాగును, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి రాయితీపై పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. వెదురు బొంగులను నమ్ముకొని కులవృత్తి చేసుకునే మేదరి, మహేంద్ర వృత్తి కళాకారులకు చేయూత ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ ప్రాంతాల్లో వనాలను పెంచేందుకు రైతులకు వెదురు మొక్కలను ఉచితంగా పంపిణీని చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

సంగారెడ్డి అర్బన్: ఎస్పీ, డీఎస్పీల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని కరుణ ఉన్నత పాఠశాలలో మంగళవారం షీటీం సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం సభ్యులు రమేష్, సంతోషి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడుతున్నప్పుడు అపరిచిత లింకులను క్లిక్ చేయకూడదని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనుకోకుండా సైబర్ నేరగాళ్ల మూలంగా మోసపోయి ఉంటే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ కుమార్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గుమ్మడిదల గ్రామానికి చెందిన రైతు చాకలి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో రైతుబీమా పథకం ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కును మంగళవారం జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, వ్యవసాయశాఖ ఏఈఓ శ్రీనివాస్‌రావు మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఏఈఓ చందర్, నాయకులు పాపిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గణపయ్యకు ఘనమైన పూజలు



పటాన్‌చెరు: రుద్రారం గణేష్‌గడ్డ ఆలయ నిర్వాహకులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు



38ఏ: సంగారెడ్డి టౌన్: వైకుంఠపురంలో ఏర్పాటు చేసిన మట్టి గణనాథుడు

జిల్లావ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, భక్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుడి మండపాలను విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. మొదటి రోజున ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



న్యాల్‌కల్: వడ్డీ గ్రామంలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



హత్నూరలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న యువకులు



పటాన్‌చెరు టౌన్: గణేష్‌గడ్డ ఆలయంలో పూజలు చేస్తున్న నీలం మధు ముదిరాజ్



ఖేడ్: బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేషుడికి పూజలు చేస్తున్న భక్తులు



జిన్నారం: వినాయకుడికి పూజలు చేస్తున్న యువకులు



పటాన్‌చెరు: అమీన్‌పూర్ 1వ వార్డులో గణనాథుడికి పూజలు మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



కోహీర్ పాండురంగ మందిరంలో పూజలు అందుకుంటున్న సార్వజనిక్ వినాయకుడు



రామచంద్రాపురం: మై హోం అంకురలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



జహీరాబాద్ టౌన్: సాయిరాంనగర్ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం



వట్‌పల్లి: జోగిపేటలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న టీఎస్‌టీపీసీ చైర్మన్ భిక్షపతి



ఝరాసంగంలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

కేతకి ఆలయ హుండీ లెక్కింపు

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయ హుండీ శుక్రవారం ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ శశిధర్, చైర్మన్ వెంకటేశం మాట్లాడుతూ శ్రావణ మాసం పురస్కరించుకుని వివిధ ప్రాంతాల భక్తులు స్వామివారిని దర్శించుకుని సమర్పించిన నగదు లెక్కించగా రూ.35,19,378లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగన్న, సంగన్న, లక్ష్మయ్య, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

పటాన్‌చెరు టౌన్: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పట్టణ పరిధిలోని ముత్తంగి గ్రామ దత్తాత్రేయస్వామి ఆలయం నుంచి రుద్రారం గణేష్ గడ్డ ఆలయం వరకు ఆ పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేశారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్‌రెడ్డి, పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ఓబీసీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పటాన్‌చెరు మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

సంగారెడ్డి టౌన్: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శేషాద్రి అన్నారు. కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ వెంకటేశంగౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా గుమ్మడిదల ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీన, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాముద్దీన్ షా దర్గాలో ప్రార్థనలు

పటాన్‌చెరు: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పటాన్‌చెరులోని పాత మార్కెట్ వద్ద హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షా దర్గాలో ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ, పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, నాయకులు శ్రీనివాస్ తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పటాచెరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణులు పూజలు

పటాన్‌చెరు టౌన్: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జన్మదిన పురస్కరించుకొని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మంగళవారం జేపీ కాలనీలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం, మహంకాళి దేవాలయం, శివాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అఫ్జల్, అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ధర్నా**

సంగారెడ్డి అర్బన్: దళితులకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్ మాట్లాడుతూ 150 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చే 342 జీవో సరిగా అమలుకావడంలేదన్నారు. అనంతరం ట్రాన్స్‌కో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

◆ **33శాతం రిజర్వేషన్‌పై హర్షం**

మునిపల్లి(అందోల్): మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టడం (అమలు)చేయడం హర్షనీయమని ఎంపీపీ శైలజాశివశంకర్, జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ అన్నారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంపీ కవిత చేసిన నిరాహారదీక్ష, పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టిందన్నారు.

◆ **టెంటు హౌజ్ సామగ్రి అందజేత**

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని నర్రిగూడ గ్రామ ప్రజలకు రూ.లక్ష విలువ చేసే టెంట్ హౌజ్ సామగ్రిని సర్పంచ్ లావణ్య తన సొంత నిధులతో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఎంపీటీసీ వెంకటేశంగౌడ్, ఉపసర్పంచ్ సంజీవ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం**

నారాయణఖేడ్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు ముఖ్య పథకాలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సురేశ్‌షెట్కార్, డాక్టర్ సంజీవరెడ్డి పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీనే

జహీరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీనే అని బీహార్ సీఎల్పీ నాయకుడు షకీల్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు.

కరపత్రం ఆవిష్కరణ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విజయభేరి సభలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాల కరపత్రాలను సోమవారం రామచంద్రాపురం పట్టణంలో గుజరాత్ సీఎల్పీ లీడర్ అమిత్ చౌడ ఆవిష్కరించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కైలాష్‌కుమార్ పాల్గొన్నారు.

◆ **వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**

నారాయణఖేడ్: మనూరు మండలంలోని డోవూరులో నేడు నిర్వహించనున్న గురుదివ్యదర్శన కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **నూతన కార్యవర్గం ఎన్నిక**

జహీరాబాద్ టౌన్: ముదిరాజ్ సంఘం జహీరాబాద్ నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గం అధ్యక్షుడిగా మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా రాజు, విఠల్, ప్రచార కార్యదర్శులుగా పాండు నియమితులయ్యారు. అదేవిధంగా కోహీర్, జహీరాబాద్ మండలాల నూతన అధ్యక్షులను కూడా నియమించారు. కోహీర్ మండల అధ్యక్షుడిగా పెద్దతోట రమేష్, ఉపాధ్యక్షుడిగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, జహీరాబాద్ మండల అధ్యక్షుడిగా రవి, ఉపాధ్యక్షులుగా రవి, సుభాష్, రాజు, ప్రధాన కార్యదర్శిగా సంగమేశ్వర్‌లు నియమితులైయ్యారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముర్షద్ దర్గాలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పూజలు

వట్‌పల్లి(అందోల్): ముర్షద్ ఉర్సు సందర్భంగా మండల పరిధిలోని అన్నసాగర్ ముర్షద్ దర్గాను ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గాలో పూల చాదర్ సమర్పించి దర్గా పీఠాధిపతి ఖలీల్ ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి, ఎంపీపీ బాలయ్య, సర్పంచ్ పోచయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు చాపల వెంకటేశం, పిట్ల లక్ష్మణ్, దుర్గేష్, ఖాజాపాషా, షకీల్, ఫైజల్, బిర్లాశంకర్, మహేష్‌యాదవ్, జహంగీర్ ఖాన్, జుబెర్, సాయికుమార్, విజయ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని శివానగర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపి కైనట్లు హెచ్‌ఎం రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాజిరెడ్డి మాట్లాడుతూ మండ ల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు తమ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపికవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీఈటీ గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణఖేడ్: ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో తెలుగు సబ్జెక్టు బోధించేందుకు అతిథి అధ్యాపకుడి పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం 55 శాతం మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. బోధన అనుభవం కలిగి నెట్, సెట్, స్లెట్, పీహెచ్‌డీ అదనపు అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 22న సాయంత్రం లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకొని 23న ఉదయం 10గంటలకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ముఖా ముఖికి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావా లని సూచించారు. పూర్తి వివరాలకు 76739 67514 నెంబరును సంప్రదించాలన్నారు.

పదవీ బాధ్యతలు స్వీకరణ

జహీరాబాద్: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ట్ కులాల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన వై.నరోత్తం హైదరాబాద్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమశాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు భూపాల్‌రెడ్డి మఠం బిక్షపతి, ఎర్రోళ్ల శ్రీనివాస్, తనీర్, అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ హాజరై నరోత్తంకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహావిష్కరణ

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డిలోని ట్రాన్స్‌కో సర్కిల్ కార్యాలయం ఆవరణలో భారతదేశ మొదటి ఇంజనీయర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ఎస్‌పీడీసీఎల్ ప్రాజెక్ట్ స్టేట్ డైరెక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ మదన్‌మోహన్‌రావు, డైరెక్టర్ ఆడిట్ గంప గోపాల్, సీసీఎం భిక్షపతి ఎస్ఈ మాధవరెడ్డి, డీఈలు సురేందర్‌రెడ్డి, రమేష్‌చంద్ర, వేణుగోపాల్ సదానందం, అనిల్‌కుమార్, విద్యుత్‌శాఖ అధికారులు ఉద్యోగులు, విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

సమస్యల పరిష్కారంపై నిలదీత

- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- వాడీవేడిగా సర్వసభ్య సమావేశం



ఎంపీఓ అంజలిదేవిని నిలదీస్తున్న చీలపల్లి సర్పంచ్ వీరన్నపాటిల్

మునిపల్లి(అందోల్): ఆయా శాఖల అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ శైలజాశివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, ఎంపీడీఓ హరినంధన్‌రావు అధ్యర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకపోవడమే కాకుండా సమావేశాలకు సైతం హాజరుకాకపోవడంపై చీలపల్లి సర్పంచ్ వీరన్నపాటిల్, కంకోల్ సర్పంచ్ విశ్వనాథం ఎంపీడీఓ హరినందన్‌రావును నిలదీశారు. సర్వసభ్య సమావేశానికి ఎంఈఓ దశరథ్ సక్రమంగా హాజరుకారని, చీలపల్లిలో ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్‌ను మల్లారెడ్డిపేట పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపడంపై సర్పంచ్ వీరన్న అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తాటిపల్లి నుంచి మక్తక్యాసారం, చీలపల్లి, కల్లపల్లి బేల్లూర్ వరకు బీటీ రోడ్డు వేయాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. బీటీ రోడ్డు వేస్తున్నామని చెప్పి నాలుగేళ్ల క్రితం రోడ్డును తవ్వి వదిలివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తెచ్చారు. ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రజాప్రతినిధులు తహసీల్దార్ తెన్‌మొళి దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఎంపీఓ అంజలిదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా

నారాయణఖేడ్: సీఎంఆర్‌ఎఫ్‌తో ప్రభుత్వం పేదలకు భరోసా ఇస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన అఖిల్‌కు రూ.60వేలు, దేవయ్యకు 60వేలు, సంగయ్యకు 52వేలు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వరాచారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు నర్సింహులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

వినాయకుడికి వినతిపత్రం అందజేత



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

జహీరాబాద్ టౌన్: సీఎం కేసీఆర్‌కు జ్ఞానోదయం కలిగి తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటూ అంగన్‌వాడీలు వినాయకుడికి వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు కనీస వేతం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని వినాయకుడిని వేడుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుశీలమ్మ, అనురాధ, సబితా, షాహిదా, వసీమా, బాలమణి, అంజమ్మ పాల్గొన్నారు.